# అడల్ట్స్ ఓన్లీ కథ!

# అందమైన తీగకు..

కొత్తపల్లి ఉదయబాబు

''ఎక్స్‌క్యూజ్‌మీ'' ఆ మాట వింటూనే చివ్వున తలెత్తి చూశాడు వికాస్- చేతిలో వున్న పేపరును ముఖానికి అడ్డు తొలగిస్తూ.

అరవిరిసిన పూరేకుల నేవళాన్ని ఆపాదమస్తకమూ కలిగి ఉన్నట్టున్న ఆమెను చూస్తూనే పేపరు పక్కన పెట్టి లేచి నిటారుగా అయ్యాడు.

''చెప్పండి మిస్! ఏం కావాలి? ఇక్కడ కూర్చుంటారా లేక పేపరు కావాలా?''

''అది కాదండీ అదీ... ''

''ఏమిటది?''

''అదే మీతో ఎలా చెప్పాలా అని... మిమ్మల్ని ఎలా అడగాలా అని'' నసుగుతూ అంది.

''భయపడకండి చెప్పండి''

''మీరూ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌కే వచ్చారా?''

''అవును. మీరూ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌కే వచ్చారా?''

''యస్. బైదిబై నా పేరు ప్రియాంక. మాది మహాబలిపురం. మధురై కామరాజ్ యూనివర్శిటీ వారు ఏర్పాటు చేసిన కాంటాక్ట్ ప్రోగ్రామ్‌కు వచ్చాను. ఈ హోటల్ కాలేజీకి దగ్గరగా ఉంది. అన్ని రూమ్‌లు ఫిలప్ అయిపోయాయి''.

''అవునండీ, నేను కూడా బ్రతిమలాడితే ఒక డబల్ రూమ్ గంటలో ఖాళీ అవుతుందిట. అందుకోసమే ఇక్కడ వెయిట్ చేస్తున్నాను. ఇంతకీ మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటి?''

''మీకు అభ్యంతరం లేకపోతే మీ డబుల్ రూమ్...''

''భలేవారే! ఎంత కష్టపడితే దొరికిందనుకున్నారు. అయామ్ వెరీ సారీ! నేను బుక్ చేసుకున్న రూమ్ మీకిచ్చేస్తే నేనెక్కడుండాలి? అయినా తనకుమాలిన ధర్మం తప్పుకదండీ!'' అన్నాడు వికాస్ నవ్వుతూ.

''అబ్బా! నేనడిగేది అది కాదు. కౌంటర్ ఇన్‌చార్జ్‌ని అడిగితే మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాక మీరొప్పుకుంటే తనకేమీ అభ్యంతరం లేదన్నాడు. అందుకని...''

''అయామ్ సారీ! ఇవ్వలేనని చెప్పాను కదండీ''

''అది కాదు మిస్టర్!'' ఆమె అతని పేరేమిటన్నట్టు చూసింది.

''వికాస్''


అన్నాడు భావం గ్రహించిన వాడిలా.

''మీ డబుల్ రూమ్‌లో నేనూ ఉండేందుకు అనుమతిస్తే...''

''మీరు నా రూమ్ లోనా'' అన్నాడు వత్తిపలుకుతూ ఆమె గుండెల మీద చూపు నిలుపుతూ.

''ఓ ఇదా! పెళ్లయిన ఆడపిల్ల అంటే సింపతీకొద్దీ సీటిస్తారని ఈ కలరిచ్చా! అనుకోకుండా బయల్దేరడంతో సీటు దొరకడం కష్టమైంది. ఇది ఉండబట్టే మీలాంటి మగవాడు సీటిచ్చి పుణ్యం కట్టుకున్నాడు. నాకింకా పెళ్లి కాలేదు'' అంటూ నల్లపూసలు తీసి హేండ్ బేగ్‌లో పడేసింది.

''మరి ఎవరైనా రైడింగ్‌కి వస్తే''



''మీ భార్యనని ధైర్యంగా చెప్పేయండి. నాకేం అభ్యంతరం లేదు'' అందామె నిర్లక్ష్యంగా చూపు విసురుతూ.

ఈమధ్యకాలంలో ఇలా డాషింగ్ అండ్ డేరింగ్‌గా మగవాళ్లతో పరిచయం పెంచుకుని అతని పెట్టో, డబ్బులో కొట్టేసే ప్రయత్నం చేస్తున్న మోసకత్తెల గురించి పేపర్లలోను, పుస్తకాల్లోను కథలుగా చదువుతున్నాం. ఆ టైపు కాదు కదా అనుకుంటున్న వికాస్‌ని అడిగింది ప్రియాంక- ''మిస్టర్ వికాస్! నేను మీ కళ్లకు మోసకత్తెలా కనిపిస్తున్నానా? నేను ఎంఫిల్ మాథ్స్. మీకు అన్నీ చూపిస్తాను'' అంటూ ఆమె ఐడెంటిటీ కార్డు, కాల్ లెటర్ ఉన్న కవరు తీసి కాంట్రాక్ట్ ప్రోగ్రాం పేపరు అందించింది. చూసి తిరిగి ఇచ్చేశాక ఆ కాగితం కవరులో పెట్టి కవరు బేగ్‌లో పెట్టుకోబోతూ- ''మీ వింగ్ ఏమిటి?'' అని అడిగింది ప్రియాంక.

''ఎంఫిల్ ఎడ్యుకేషన్''

''మీదే వూరు?''

''బెంగుళూరు''

''అలాగా! బెంగుళూరులో రోజ్ గార్డెన్ చాలా బాగుంటుందిట కదా! మీరు చూశారా?''

వికాస్ తడబడ్డాడు. ''ఆ... చూశాను. అత్యద్భుతమైన రకాలనుకోండి. చూస్తుంటేనే పిచ్చెక్కిపోతుంది''

''మీరు బాగానే ఉన్నారుగా. అంటే మీరు చూడలేదన్నమాట'' సూటిగా చూస్తూ ఆమె అడిగిన ప్రశ్నకు బదులుగా విచిత్రంగా కళ్లు ఎగరేస్తూ ''ఓహ్! వాటె జోక్'' అన్నాడు లేని నవ్వు తెచ్చుకుంటూ.

''మరి మీరు ఒప్పుకున్నట్టేనా?''

''..........''

''పెళ్లికాని పిల్లని నేను భయపడాలి. ఈ ఒక్క రాత్రి కళ్లు మూసుకుంటే రేపు మళ్లీ ట్రైన్‌లో ఉంటాం ఈ టైమ్‌కి. ఏమంటారు?'' ప్రియాంక చనువు చూసి ఇక కాదనలేకపోయాడు వికాస్.

''సరే మీ ఇష్టం'' అంటున్నంతలోనే ఆ డబుల్ రూమ్ వాళ్లూ క్రిందకు రావడం, మనీ పే చేసి వెళ్లిపోవడం, వెంటనే డ్యూటీలో ఉన్న స్వీపరు రూమ్ నీట్‌గా క్లీన్ చేసి అన్నీ చెక్ చేసి, వారిద్దరి సామాను గదిలోకి చేర్చడం అరగంటలో చకచకా జరిగిపోయాయి.

★ ★ ★

''వికాస్! మీరు స్నానం చేసి రెడీగా ఉండండి. నేను సరిగ్గా అరగంటలో వస్తాను. ప్లీజ్!'' అంటూ అతని సమాధానం కోసం ఎదురు చూడకుండానే గబగబా వెళ్లిపోయింది ప్రియాంక.

టవల్ కట్టుకుని మంచం మీద వెల్లకిలా వాలిపోయాడు వికాస్ ఫ్యాన్ గాలి ఆస్వాదిస్తూ.

గదికి రెండు వైపులా కిటికీలు ఉండడం, పైగా ఆ రూమ్ ఆఖరి అంతస్తులో ఉండడం వల్ల రివ్వున వీస్తున్న చల్లని గాలిని అంతటినీ ఒక్కసారిగా పీల్చేయాలనే ఆత్రంతో అతను దీర్ఘశ్వాసలు తీయసాగాడు.

తర్వాత బాత్‌రూమ్‌లో చేరి షవర్ కింద స్నానం చేశాడు. ప్రశాంతంగా ఉన్నాడిప్పుడు. సరిగ్గా అప్పుడు తట్టిందతనికి ఆ ఆలోచన! హుషారుగా లేచాడు.

డ్రెస్ చేసుకునే ప్రయత్నంలో తువ్వాలు తీసి విసిరేసి, అలాగే అద్దం ముందు నిలబడి డ్రెస్సు అందుకోబోయేంతలో హఠాత్తుగా తలుపు తెరుచుకుని ''వికాస్'' అంటూ ప్రియాంక లోపలకి రాబోయి అతన్ని 'అలా' చూసి



సర్పద్రష్టలా ఒక్క క్షణం ఉండిపోయి కెవ్వున అరవబోయి రివ్వున వెనుదిరిగి బయటకెళ్లి తలుపు మూసేయడం ఒకదాని వెంట ఒకటి అత్యంత వేగంగా జరిగిపోయాయి. అతనలాగే ఒళ్లో డ్రెస్ పెట్టుకుని మంచంమీద కూర్చుండిపోయాడు.

అసలు తను ఒక అమ్మాయికి ఆశ్రయం ఇచ్చాననిగాని అది మద్రాసు అని గానీ అతనికి ప్రియాంకను చూసేంత వరకూ జ్ఞప్తికే రాలేదు. ఛ... వెధవ బుర్ర. అతను తన తలను తన చేత్తో కొట్టుకోవడంతో ఇందాక తను చెయ్యాలనుకున్న పని గుర్తుకు వచ్చింది.

పది నిమిషాల్లో తయారై బయట కారిడార్లో నిలబడి అయోమయం చూపులు చూస్తున్న ప్రియాంకతో ''ప్రియాంకగారూ! అరగంటలో వచ్చేస్తాను. అర్జంటు పని ఉంది'' అంటూ ఆమె సమాధానం కోసం చూడకుండా అదృశ్యమైపోయాడు క్షణంలో.

## ఉభయతారకం

**భారీ అడ్వర్‌టైజ్‌మెంట్లతో జనం ముందుకి వస్తున్న వివిధ కంపెనీలు తమ కంపెనీలకి బ్రాండ్ అంబాసిడర్స్‌గా అగ్రశ్రేణి సినీ తారల్ని సెలెక్ట్ చేసుకుంటున్నాయి. క్రికెట్ నేపథ్యంగా స్టంప్డ్ చిత్రాన్ని నిర్మిస్తూ బిజీగా ఉన్న రవీనాటాండన్ ఇప్పుడు బ్రాండ్ అంబాసిడర్‌గా మరో అదనపు బాధ్యతని తలకెత్తుకుంటోంది. సునీల్ శెట్టితో కలిసి ఎంయస్ఎన్ కంపెనీ, హచ్ సెల్యూలార్, ఆరెంజ్ కంపెనీల తరపున వ్యాపార ప్రకటనలు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. వీరి గ్లామర్ తమ బిజినెస్‌కి ఎంతగానో ఉపయోగపడగలదని ఆ కంపెనీలు ఆశిస్తున్నాయి. దీనికి తగ్గట్టు తన సొంత సినిమా కోసం ఈ కంపెనీ ఎంతగానో సహాయపడుతోందంటోంది రవీనా. ఈ అవగాహన ఉభయతారకంగా ఉందంటున్నారంతా.**

వికాస్ వచ్చాక ఏమీ జరగనట్టుగా ఉండడంతో తనూ అలాగే నటించింది ప్రియాంక. టిఫిన్ తినడం కోసం బయల్దేరారు. నడుస్తూ కబుర్లు చెప్పుకున్నారు. ప్రియాంక ఫాదర్ సివిల్ జడ్జి. ఒక తమ్ముడు ఉన్నాడు. ఎంబీఏ ఎంట్రన్సుకు ప్రిపేర్ అవుతున్నాడు. తనకు తమ్ముడు బెస్ట్ ఫ్రెండ్ అయితే తండ్రి రియల్ గైడ్ అంది ప్రియాంక.

వికాస్‌కు ఒక చెల్లి. సంబంధాలు చూస్తున్నారు. తను చెల్లిని అస్తమానూ ఏడిపించినా అన్నయ్యంటే ఎంతో అభిమానమట ఆమెకు. ''ఉద్యోగం ఎలాగూ వచ్చేసింది కాబట్టి ముందు నీకు కుదిరితే చేసేస్తాం'' అంటూంటారట వాళ్లమ్మగారు.

దారిలో నాలుగు మూరల విరజాజులు

కొన్నది ప్రియాంక. అక్కడే తలలో పెట్టేసుకుంది కూడా. ''ఎందుకండి'' అని అడగబోయి ఆపేశాడతను.

ఆమె ప్రక్కన అలా నడుస్తుంటే కలా నిజమా అన్నంత వింతగా ఉందతనికి. ఆమె తలలోని విరజాజుల పరిమళాలు అతనిలోని కోరికల గుర్రాలకు గజ్జెలవుతుంటే బలవంతంగా తల తిప్పుకుని ముందుకు అడుగు వేస్తున్నాడతను.

★ ★ ★

డ్రెస్ చేంజ్ చేసుకున్న వికాస్ దిండు తీసుకుని కారిడార్‌లోకి వెళ్లబోతూంటే వింతగా అడిగింది ప్రియాంక. ''అదేమిటండీ! ఎక్కడికి?''

''నేను కారిడార్‌లో పడుకుందామని''

''భలేవారే! మన ఇద్దరం ఈ రూమ్‌లో ఈ బెడ్ మీదనే పడుకుంటున్నాం. మీ శీలానికి నేను గ్యారంటీ. చూశారా మీరు అనాల్సిన ప్రతీ మాట నా నోట వస్తున్నాయి. నేను వెళ్లి డ్రెస్ చేంజ్ చేసుకొస్తాను'' అంటూ ప్రియాంక బాత్‌రూమ్‌లోకి దారి తీసింది.

ఆమె తిరిగి వచ్చేసరికి కాట్ మీద దుప్పటి తీసి కింద పక్క వేసుకుని అటు తిరిగి పడుకున్నాడు వికాస్.

''వికాస్‌గారూ!'' అంటూ తన తలలో విరజాజులను కొన్ని త్రుంచి అతని మీద చల్లుతూ పిలిచింది ప్రియాంక.

అతను నెమ్మదిగా కళ్లు విప్పాడు.

ఎదురుగా ఉన్నది ఒక అభిసారిక!

నిలువెల్లా సంపెంగ లావణ్యాన్ని తనలో అణువణువునా నింపుకుని యవ్వనపు కొలనులోంచి చంద్రోదయం కోసం ఎదురుచూస్తున్న కలువ మొగ్గలా ఉందామె కనకాంబరం రంగు నైటీలో.

ఆమె చనువుగా అతని చెయ్యి పట్టి పైకి లేపింది. అతను మంత్రముగ్ధలా అనుసరించాడు. ఆమె చేతి స్పర్శ అతని రోమాలలో విద్యుత్తుని నింపుతూ ఉత్తేజితుణ్ణి చేస్తోంది.

''మీరింత చొరవగా చనువుగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో తెలుసుకోవచ్చా?'' అంత మత్తులోనూ సూటిగా అడిగిన అతని ప్రశ్నకు ప్రియాంక తొట్రుపడలేదు.

''మీ నిగ్రహం తెలుసుకోవడం కోసం''

''ఒకవేళ నేను విజృంభిస్తే?''

''ప్రాణాలతో బయటకు వెళ్లరు- అంటాననుకుంటున్నారా? లేదు. మీమీద నాకు ఆ నమ్మకం ఉంది. అయిదు నిమిషాల పరిచయంతోనే వెకిలి వేషాలు వేసి తమ వికృత కోరికను బయటపెట్టే పురుషపుంగవులున్న సమాజం మనది. మీరు నా నుంచి ఏదైనా ఆశించే వారైతే ఈ గదిలో నాకు ఆశ్రయం ఇచ్చినప్పుడే కోరేవారు. అప్పుడు నటించారనే అనుకుందాం. ఇప్పుడు నేను మీ దగ్గరే ఉన్నాను కదా! ఏం చేస్తారో చెయ్యండి. ఆ నమ్మకంతోనే మీ దగ్గర ఇంత ధైర్యంగా ఉన్నాను. మీరు ఎక్కడో కారిడార్లో సోఫా మీద పడుకుని నిద్రపట్టక దొర్లుతుంటే నాకసలు ఇక్కడ నిద్రపట్టదు. మీ శీలానికి నేను గ్యారంటీ అని చెప్పాను కదా!'' ఆమె అతని చేతిలోని దుప్పటి తీసుకుని కాట్ మీద పరచింది. ఎవరి బ్యాగ్ వారి తల పెట్టుకునే ప్లేసులో ఉంచి దిండు మధ్యలో అడ్డుగా ఉంచింది.

''మీరు అటు తిరిగి పడుకోండి. నేను ఇటు తిరిగి పడుకుంటా. అయితే ఒక చిన్న కండిషన్. నేను నిద్రపోయేటంత వరకు మీరు కబుర్లు చెబుతూనే ఉండాలి. నేను ఊ కొట్టడం ఆపేశానంటే మీరు నిశ్చింతగా నిద్రపోవచ్చు. అన్నట్టు మీరు ముందుగా పడుకుంటే?''

''నా గురకే మీకు సాక్ష్యం''


''అమ్మో! అయితే నన్నీ రాత్రి నిద్రపోనివ్వరా?''

''అంత భయంకరంగా పెట్టనులెండి. ఈ గదిలో మగాడున్నాడు అని అందరూ జాగ్రత్తపడేలా మాత్రం గురక పెడతాను. సరేనా?'' నవ్వుతూ అన్న వికాస్ మంచంపై పడుకుని అటు తిరిగాడు.

అతను పిచ్చాపాటి కబుర్లు చెబుతూ పది వాక్యాలు పూర్తి చేశాడో లేదో ప్రియాంక వూ కొట్టడం ఆపేసింది. మరో అయిదు నిముషాలు అలాగే మౌనంగా ఉన్న వికాస్ నెమ్మదిగా లేచి అటు తిరిగి గాఢ నిద్రలో మునిగిన ప్రియాంక వైపు వచ్చాడు.

'నన్ను క్షమించండి ప్రియాంక. ఈ ఒక్క విషయంలో మీ నమ్మకాన్ని వమ్ము చేస్తున్నందుకు' అనుకుంటూ చిక్కబట్టుకున్న ధైర్యంతో తన మీసాలు ఆమెకు ఎక్కడ గుచ్చుకుంటాయో అన్నంత భయంగా ఆమె యాపిల్ బుగ్గపై సుతిమెత్తగా చుంబించాడు.

ఒక మెరుపుకాంతి తనలో ప్రవేశించినట్టయిన




అతను ఒక్క ఉదుటున తన గుండె కొట్టుకుంటున్న శబ్దం తనకే వినబడుతున్నంత ఉద్వేగానికి లోనై నెమ్మదిగా పక్కమీద వాలాడు-

ఆ ఒత్తిడికి వెల్లకిలా నిదురలో తిరిగిన ప్రియాంకను చూస్తే మరేం జరుగుతుందో అన్న భయంతో కళ్ళు మూసుకున్నాడు వికాస్!

మరో పది నిముషాలలో అతని గురక విన్న ప్రియాంక కళ్ళు తెరిచి నవ్వుకుని 'యూ నాటీ బోయ్' అనుకుంది మనసులో! తను క్రొత్తగా నేర్చుకున్న నేత్రావధానం అతని వ్యక్తిత్వంలో ఏ చెడూ లేదని చెబుతోంది!

మరుసటి రోజు సాయంత్రం అటెండెన్స్ సర్టిఫికేట్ అందడంతో వెంటనే హోటల్ రూమ్‌కి వచ్చారు ప్రియాంక, వికాస్. మనీ మేటర్స్ అన్నీ సెటిలయ్యాక యిద్దరూ హోటల్ కారిడార్లో సోఫాలో కూర్చున్నారు.

''మిస్టర్ వికాస్! నా జీవితంలో నిన్నటి రాత్రి జన్మలో మరిచిపోను. అంత ధైర్యంగా ఒక పరాయి మగాడితో దేశం కాని దేశంలో అన్నట్టుగా ఒకే బెడ్ మీద పడుకున్నది నేనేనా అని ఆశ్చర్యపోతున్నాను. ఒకవేళ నిన్న రాత్రి మీరు నన్ను ఏమైనా చేసుంటే..''

''చేసుంటే..''

''మిమ్మల్ని పొడిచి, నన్ను నేను పొడుచుకుని చచ్చిపోయి ఉండేదాన్ని'' అంటూ ఆమె తన హేండ్ బ్యాగ్‌లోంచి పళ్ళు కోసుకునే పదునైన చాకు తీసి చూపించి మళ్ళీ అందులో వేసేసింది.

''అవును వికాస్! ఆడపిల్లకు ధైర్యం ఉండడం మంచిదే. మొండి ధైర్యం ప్రమాదాన్ని ఆపదు సరికదా తన ప్రాణానికే ముప్పు తేవచ్చు. మళ్ళీ ఈ జన్మకు మనం కలవమేమో! నెక్స్ట్ ఇయర్ కలవచ్చు. కలవకపోవచ్చు. ఏది ఏమైనా మీలాంటి అబ్బాయిలు ఈరోజుల్లో అరుదు. పెళ్ళయే లోపల ఎన్ని ఫ్రెష్ బాటిల్స్ ఓపెన్ చేశామా అని ఆలోచించే తరంలో పుట్టవలసిన వారు కాదు మీరు. ఏనీహౌ థాంక్యూ వెరీమచ్ ఫర్ యువర్ కంపెనీ!'' అందామె ఆర్ద్రత నిండిన మనసుతో!

''మిస్ ప్రియ! మీరు నన్ను మొదటి నుంచీ చాలా అయోమయంలో పడవేశారు. ఆ అయోమయంలో నేనెలా ప్రవర్తిస్తున్నానో నాకే అర్థం కాలేదు. నన్ను, నా అవతారం చూసి ఏవగించుకుంటారనుకున్నాను. నన్ను రెచ్చకొడుతూనే నిగ్రహానికి మంత్రమేశారు మీ మాటలతో. నా జీవితంలో ఇంతటి అత్యద్భుతమైన రోజు ఎన్నటికీ మరువను. మీకు అభ్యంతరం లేకుంటే మీతో స్నేహం చేయవచ్చా! అదీ మీకు మన స్ఫూర్తిగా యిష్టమైతేనే!''

"షూర్! మీలాంటి మంచి స్నేహితుడు నాకు ఉన్నాడని చెప్పుకోవడానికి గర్వపడతాను" అంటూ తన కార్డు తీసి అతనికిచ్చింది. అది చూసి ఆమెను అతను ప్రశ్నించి ఉంటే ఆమె నిజంగా యిబ్బంది పడేది. దానినతడు బాగ్ సైడు జిప్‌లాగి అందులో పడేశాక "మరి మీ వివరాలు" అంది ప్రియాంక.

వికాస్ తన పర్సులోంచి విజిటింగ్ కార్డు తీసి ఆమెకిచ్చాడు. ఆమె దానిని అతనిలాగే సైడ్ జిప్ లాగి బాగ్‌లో పడేసింది.

ఇద్దరూ తమ ఆప్తుణ్ణి విడిపోతున్న బాధ ముఖాల్లో ప్రస్ఫుటిస్తుండగా చివరిగా కరచాలనం చేసుకుని బయటకు వచ్చారు.

ఆటోను పిలిచి ఆమె కూర్చున్నాక 'టాటా' చెప్పి ఆటో కనుమరుగయ్యే వరకూ చూస్తుండిపోయిన వికాస్ మరో ఆటోను పిలిచి 'సెంట్రల్ స్టేషన్' అన్నాడు.

★ ★ ★

## అక్క దారిలోనే...

**డింపుల్ కపాడియా-రాజేష్‌ఖన్నాల చిన్న కూతురు, ట్వింకిల్ చెల్లెలు అయిన రింకీ ఖన్నా త్వరలోనే ఇల్లాలు కాబోతోంది. ఆమెకి కాబోయే వరుడు లండన్‌లో స్థిరపడిన ప్రవాస భారతీయుడు సమీర్ శరణ్. ఈ నెలలోనే వీరి వివాహం జరుగుతుందని బాలీవుడ్ భోగట్టా. అక్షయ్‌ని పెళ్లి చేసుకున్నాక ట్వింకిల్ సినిమాలకి గుడ్‌బై చెప్పేసినట్టే సమీర్‌తో తన వివాహానంతరం రింకీ కూడా సినిమాలకి గుడ్‌బై చెబుతుందేమో!**



"ఎక్స్క్యూజ్ మి! ఈ లోయర్ బెర్త్ నాకిచ్చి అప్పర్ బెర్త్ మీరు తీసుకుంటారా?" అన్న మాటతో వికాస్ యిటు తిరిగేసరికి ఎదురుగా ప్రియాంక.

"మీరా! మీది మహాబలిపురం అన్నారుగా!" అడిగాడు వికాస్!

"అవును మహాబలిపురం మాదే! ఏం మీది కాదా! అది మన భారతదేశంలోనే ఉంది కదండీ" ప్రియాంక అన్న తీరుకు కంపార్ట్‌మెంట్ అదిరేలా నవ్వాడు వికాస్.

"మరి మీది బెంగుళూరు అన్నారు?"

"అవును. మన మహాబలిపురంలాగే మన బెంగుళూరూను" అన్నాడు నవ్వాపుకుంటూ.

"ఇంతకీ ఎక్కడకు ప్రయాణం" అడిగింది ప్రియాంక.

"ముందుగా విజయవాడ. అక్కడ నుంచి యింటికి. మరి మీరు?"

"సేమ్ టు సేమ్. మా 'అమ్మ'ను చూసి అప్పుడు యింటికి వెళ్తాను"

"మీ మదర్ అక్కడ జాబ్ చేస్తున్నారా?"

"అబ్బా! మీరింత జీడిమామిడి పండేంటండి బాబు! అమ్మంటే కనకదుర్గమ్మ! యింతకీ మీ అసలు ఏ వూరూ?"

"నేను కొవ్వూరులో టీచరుగా పనిచేస్తున్నాను. ఇది మాత్రం నిజంగా మా వూరే!"

"రియల్లీ! మాది రాజమండ్రి. నాన్నగారి ఉద్యోగరీత్యా అక్కడ ఉంటున్నాం. బహుశా అక్కడే సెటిల్ కావచ్చు కూడా! అన్నట్లు స్నానం చేసాక మీరు పరుగెత్తిందీ..."

"ఈ రిజర్వేషన్ కోసమే! మరి మీరు నాకన్నా ముందు పరుగెత్తిందీ?"

"ఆ... దీనికోసమే!"

"అది సరేగానీ వూరు పేరు ఎందుకు అబద్ధం చెప్పారు?"

"మనం పరిచయం అయ్యాక మొదట్లో అనుకున్న మాటలు అవి. అందులో ఆడపిల్లను కదా! నిజం చెప్పడానికి భయం వేసింది!" అంది ప్రియాంక భయం నటిస్తూ!

"మీరు ఆడపిల్లా! అమ్మో"

"మీరు మాత్రం మగవాళ్ళా!

ఇలాంటి చాకులాంటి పిల్ల పక్కలో పడుకుని ఏం చెయ్యకుండా బుగ్గమీద ముద్దెడితే సరిపోయిందా!"

"అమ్మదొంగా!

అయితే దొంగనిద్రన్నమాట!" అన్నాడతను చిలిపిగా.

"చెప్పాను కదండీ మొండి ధైర్యం అన్నివేళల పనికిరాదని"

★ ★ ★

కోవెల ఖాళీగా ఉంది. కళకళలాడే నిత్య సౌభాగ్యంతో జగాలనేలే చల్లని తల్లి దర్శనం చేసుకుని మనసారా అయిదు నిముషాలపాటు నమస్కరించుకున్నారు ప్రియాంక, వికాస్.

"దైవదర్శనం పూర్తయింది. ఇక మన వూరు వెళ్ళే ప్రయత్నంలో మళ్ళీ విడిపోవాలి కదూ!" అన్నాడు వికాస్

"అది సరేగాని దేవుడిని ఏం కోరుకున్నారు?"

"నేను తరువాత చెప్తాను. ముందు లేడీస్ ఫస్ట్!"

"వికాస్! అందమైన తీగకు పందిరి ఉంటే అది చక్కగా పైకి పాకుతుంది. ఆ ఆలంబన ఉన్నంత కాలం సగర్వంగా ఎదుగుతూ ఎన్నెన్నో పూలనిస్తుంది. జగతికి ప్రతినిత్యం మొక్క ఆవశ్యకతని తెలియచేస్తుంది. ఆడపిల్ల ఎంత చదువు చదివినా ఏ ఉద్యోగాలు చేసినా వివాహం చేసి తమ బాధ్యత తీర్చుకుందామనుకునే తల్లిదండ్రుల తాపత్రయంలో నాకు తోటమాలి ఒక అందమైన తీగకు చేసినంత సేవాతత్పరత కనిపిస్తుంది. అందులో ఆ వివాహమాడబోయే వ్యక్తి మంచి వ్యక్తిత్వంతో పాటు మంచి మనసును, భార్యగా విలువ యిచ్చే విచక్షణాశక్తిని కలిగి ఉంటే ఆ ఆడజన్మంత అదృష్టం మరొకటి లేదు. అటువంటి పందిరి లాంటి భర్తని నాకు ప్రసాదించమని మనసా వాచా కర్మణా కోరుకున్నాను. మరి మీరు?"

"అమ్మ సన్నిధిలో నిజం చెబుతున్నాను ప్రియా! ఆ అందమైన తీగకు పందిరినవ్వాలని కోరుకున్నాను! మరి నీ అభిప్రాయం?"

సమాధానంగా ఆమె అతని చేతికి తీగలా తన చేతిని పెనవేస్తూ ముందుకు నడిచింది.

ఆశీర్వదిస్తున్నట్లుగా గుడిగంటలు మ్రోగాయి.

☆